# సాంఘికశాస్త్రం- స్వభావం-పరిధి

1. సాంఘిక శాస్త్రం ఏ విధంగా సరళత్వాన్ని కలిగి ఉంది?

జ. సమైక్య అంశంగా, విలీన అంశంగా

2. విద్యార్థులు ఏ మూడు అంశాలను అలవర్చుకొనే విధంగా తగిన ప్రోత్సాహాన్ని అందించాలి?

జ. 1. పరిసరాలను గురించి పరిశీలన/ తెలుసుకోవడం

2. పరిసరాల ద్వారా అభ్యసనం/లోతుగా అధ్యయనం 3. పరిసరాల పరిరక్షణ చేయడం

3. సాంస్కృతిక వారసత్వ సంపదలను పదిలంగా కాపాడి రాబోయే తరాల వారికి అందించాల్సిన బాధ్యతనేమంటారు?

జ. పరిపోషిత వికాసాభివృద్ధి

4. ఓ వ్యక్తి ఓ శాస్త్రంలో ఉదాహరణకు గణితం, రసాయన శాస్త్రాల్లో మంచి దిట్టగా రూపొంద గలడేమోగాని అతనికి తన తోటి వ్యక్తుల పట్ల సరైన అవగాహన, దృక్పథం లేకపోతే ఆ సమాజంలో మనుగడ కొనసాగించడం కష్టం అని చెప్పినవారు?

జ. ప్రముఖ విద్యావేత్త ముఫట్

5. సాంఘిక శాస్త్ర నిపుణుల సదస్సు నిర్వహించిన సంవత్సరం?

జ. క్రీ.శ. 1916 –17

6. సాంఘిక శాస్త్ర నిపుణుల సదస్సు నిర్వహించిన నగరం?

జ. అమెరికాలోని చికాగో నగరంలో

7. మనదేశంలో బేసిక్ విద్యా విధానం ప్రవేశ పెట్టింది?

జ. మహాత్మ గాంధీ, క్రీ.శ. 1937లో

8. పాఠశాల బోధనలో వివిధ తరగతులకు సాంఘిక శాస్త్రాన్ని బోధించాలని, పాఠ్యాంశాల రూపకల్పన చేయాలనే ఉద్దేశంతో ఓ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది?

జ. సాంఘిక శాస్త్ర నిపుణుల సదస్సు

9. క్రీ.శ. 1952 – 53 మధ్య కాలంలో మాధ్యమిక విద్యా కమిషన్ చైర్మన్?

జ. లక్షణస్వామి మొదలియార్

10. విద్యా ప్రణాళికలో బేసిక్ విద్యా విధానం ముఖ్యమైందిగా భావించి అమలు పరిచిన కమిటీ?

జ. లక్ష్మణమి మొదలియార్ కమిటీ

11. దేని ద్వారా బాల బాలికలను మంచి పౌరులుగా తీర్చిదిద్ది ఓ ఆదర్శవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చు?

జ. సాంఘిక అధ్యయనం

12. సాంఘిక శాస్త్రం అనే భావన ఎప్పుడు రూపుదిద్దుకుంది?

జ. క్రీ.శ. 18,19వ శతాబ్దాల మధ్య కాలంలో

13. మానవ సంబంధాల అధ్యయన శాస్త్రం, మానవాభ్యుదయ విధానానికి తోడ్పడే శాస్త్రం?

జ. సాంఘిక శాస్త్రం

14. ఓ వ్యక్తి తన సమస్య పరిష్కార దశలో వేరొకరి సహాయం పొందడం, తన ఆలోచనలను ఇతరులతో పంచుకోవడం ద్వారా వేటిని పెంపొందించుకున్నాడు?

జ. మంచి సంబంధ బాంధవ్యాలను

15. సాంప్రదాయక విద్యా బోధనలో మార్పు తెచ్చింది?

జ. బేసిక్ విద్యా విధానం

16. బాల్యం నుంచే విద్యార్థుల్లో పనిపట్ల గౌరవ భావం ఆర్థిక స్వావలంబనను కలిగించేందుకు దేనికి అధిక ప్రాధాన్యం ఇచ్చారు?

జ. ఉత్పత్తి ఆధారిత విద్య

17. సాంఘిక అధ్యయనం ద్వారా బాలబాలికలను మంచి పౌరులుగా తీర్చిదిద్ది దాని ద్వారా ఎటువంటి సమాజాన్ని ఏర్పరచవచ్చు?

జ. ఆదర్శవంతమైన సమాజాన్ని

18. విద్యాలయాల్లో మాతృభాషతో పాటు భాషేతర అంశాలను కూడా బోధించడానికి ప్రణాళికలు ఏర్పాటు చేసిన కమిటీ?

జ. 1952లో సెకండరీ/మాధ్యమిక విద్యా సంఘం

19. ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో, పరిసరాలు, సాంఘిక అంశాల పట్ల అవగాహన భూగోళం, చరిత్ర, పౌరనీతి, రాజనీతి శాస్త్రం, ఆర్థికాంశాలను పరిచయం చేయాలని తెలిపిన కమిటీ?

జ. కొఠారి కమిషన్

20. ఉన్నత, మాధ్యమిక స్థాయిలో సామాజిక శాస్త్రాన్ని పరిచయం చేయాలని తెలిపింది?

జ. కొఠారి కమిషన్

SAKSHI

21. విద్యార్థి జ్ఞాన సముపార్జన కుటుంబం నుంచి మొదలై విశ్వజనీనమైన అంశాలను స్పృశించాలని తెలిపింది?

జ. కొఠారి కమిషన్

22. 1 నుంచి 5 తరగతులకు పరిసరాల విజ్ఞానం–I అని, 6 నుంచి 7 తరగతులకు సాంఘికశాస్త్రాల్లో వేటిని ప్రోత్సహించాలని 1976–77లో ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ నిర్వచించింది?

జ. పరిశీలనాత్మక, కృత్యాధార, విద్యార్థి భాగస్వామ్య పద్ధతులు

23. ప్రకృతి, పరిసరాల గురించి తెలుసుకోవడం, అభ్యాసాన్ని పటిష్టపరచడం దేని ముఖ్య ఉద్దేశం?

జ. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

24. పాఠశాలలో ఏ అభ్యసనాభివృద్ధి కార్యక్రమం ద్వారా పరిసరాల పట్ల అవగాహన, విద్యార్థులచే వివిధ కమిటీల రూపకల్పన, సేవాభావనను ప్రోత్సహిస్తున్నారు?

జ. CLAPS & LEP ద్వారా

25. I, II తరగతులకు దేని ఆధారంగా వారి స్థాయికి తగిన రీతిలో రూపకల్పన చేసి బోధిస్తున్నారు?

జ. ఉపాధ్యాయ కరదీపిక లేదా Teacher hand book

26. బోధనా అభ్యసన ప్రక్రియలో దేన్ని ఓ ఆయుధంగా స్వీకరించి బాల్యంలోనే సత్పౌరులకు కావాల్సిన హిత బోధన, దేశభక్తిని ప్రేరేపించేదిగా ఉండాలని తెలిపారు?

జ. పరిసరాన్ని

27. సమాజ అభ్యున్నతికి, మానవుల సమాఖ్యలో కలిసి జీవించే విధానం, తన అభ్యున్నతికి చెందిన ప్రత్యక్ష, పరోక్ష అంశాలపై అవగాహనను పెంపొందించే శాస్త్రమే సాంఘిక శాస్త్రమన్నది?

జ. అమెరికా సంయుక్త రాష్ట్రంలోని సాంఘిక అధ్యయనం, పునర్వ్యవస్థీకరణ సమాఖ్య

28. మానవ సంఘంను అభివృద్ధి చేసి, తీర్చిదిద్దగలిగిన, ప్రత్యక్ష సంబంధం కలిగిన విషయాలు, సాంఘిక వర్గంలోని ఓ మానవుణ్ని నిర్మాణాత్మకమైన సభ్యునిగా చేసే విషయాలు సాంఘిక శాస్త్ర పరిధిలోకి వస్తాయని చెప్పింది?

జ. అమెరికా సంయుక్త రాష్ట్రాల జాతీయ విద్యా సంస్థ విక్టోరియా విద్యా బోర్డు

29. చారిత్రక, భౌగోళిక, సాంఘిక విషయాల సంబంధ, అంతర్ సంబంధాల అధ్యయనమే సాంఘిక శాస్త్రం అన్నది?

జ. జేమ్స్ హెమ్మింగ్స్

30. సాంఘిక శాస్త్రం అంటే సమాజం అధ్యయనం, అది రూపొందిన విధం, సంఘంలో విద్యార్థుల బాధ్యతాయుత ప్రవర్తనను తెలియజేయడమే దీని ముఖ్య లక్షణం అన్నది?

జ. జే.ఎఫ్. ఫారెస్టర్

31. విద్యార్థి అతని పరిసరాల్లో సంస్థలు, వ్యక్తులతో సృజనాత్మకమైన స్నేహపూరితమైన కార్యక్రమాల్లో ఏర్పరచుకునే సంబంధ బాంధవ్యాలను సాంఘిక శాస్త్రం అధ్యయనం చేస్తుందన్నది?

జ. ఇ.వి. వెస్లీ(E.V. Wesly)

32. సాంఘిక అధ్యయనం మనిషి, అతని సాంఘిక భౌతిక పర్యావరణాల మధ్య జరిగే చర్యల, ప్రతిచర్యలకు సంబంధించింది. ఇది మానవ సంబంధాలను గురించి చర్చిస్తుంది. ప్రజాస్వామిక పౌరసత్వ అభివృద్ధే సాంఘిక అధ్యయనం ముఖ్య లక్షణం అన్నది?

జ. జాన్. వి. మైకేల్స్(John. V. Michaeles)

33. భారతీయ విద్యా విధానంలో సాంఘిక శాస్త్రం అనే పదం నూతనమైంది అని చెప్పింది?

జ. క్రీ.శ. 1952లో సెకండరీ విద్యా సంఘం(లక్ష్మణ స్వామి మొదలియార్ కమిటీ)

34. ఓ సమూహంగా అధ్యయనం చేయడం వల్ల విద్యార్థి సాంఘిక పరిసరాల సర్దుబాటు చేసుకోవడానికి సహకరిస్తుందని చెప్పింది?

జ. 1952 సెకండరీ విద్యా సంఘం

35. విద్యార్థి అవగాహన స్థాయిని పెంపొందించడంలో కుటుంబం, ఇరుగు పొరుగు జిల్లా, రాష్ట్రం, దేశం, అంతర్జాతీయ స్థాయి వరకు విషయజ్ఞానం, అవగాహన, వినియోగం, నైపుణ్యం, సోదరతత్వం మొదలైన అంశాలపట్ల అభిరుచిని పెంపొందించుకోవడానికి అవకాశం ఉంది. విద్యార్థుల్లో నాది, మాది, మనందరిది అనే స్థాయికి ఎదగడానికి తోడ్పడుతుందన్నది?

జ. కొఠారి కమిషన్

36. విద్యార్థుల్లో కీలకాంశాలు, భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, రాజ్యాంగంలో పొందు పరిచిన, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, సంక్షేమ విధానం, చిన్నకుటుంబ భావన, రాజ్యాంగం పట్ల గౌరవ భావన, విలువలు, సంప్రదాయాల పరిరక్షణ, సమానత్వ ప్రాతిపదిక శాస్త్రీయ దృక్పథం వంటి అంశాల పట్ల విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడమే సాంఘికాధ్యయనం?

జ. N.P.E. 1986 - 88

37. బాల్యం నుంచే పిల్లలకు పర్యావరణం-పరిరక్షణ అనే భావనను పెపొందించడానికి బోధనాంశాలు ప్రవేశపెట్టాలని సూచించింది?

జ. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

SAKSHI

38. పరిసరాల విజ్ఞానం I&II లను ప్రాథమిక స్థాయిలో 1,2 తరగతులకు ఉపాధ్యాయ కరదీపికల ఆధారంగా 3,4,5 తరగతులకు పాఠ్యాంశాలను వాచకం రూపొందించి బోధించాలని చెప్పింది?

జ. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

39. పరిసరాల విజ్ఞానం ద్వారా పెంపొందించే జ్ఞానం, అవగాహన, వినియోగం, నైపుణ్యాలు, క్రియాశీలత, సృజనాత్మకత వంటి వాటిని సహజంగా విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత శక్తులను బయటకి తీయడానికి, వారి వారి సామర్థ్యాల ఆధారంగా విద్యా బోధన జరగాలని తెలిపింది?

జ. ఆర్.హెచ్.దావే(R.H.Dhawe)

40. విద్యార్థులు బోధన అభ్యసన ప్రక్రియల ద్వారా పరిశీలించి, పరీక్షించి, కనీస నుంచి గరిష్టస్థాయి వరకు తీసుకునివెళ్లడానికి తోడ్పడేదిగా ఉండాలని ప్రవేశపెట్టిన పద్ధతి?

జ. కృత్యాధార బోధన పద్ధతి

41. సమాజంలో ఓ వ్యక్తిగా ఆ సమాజాన్ని అధ్యయనం చేయడానికి సహాయపడే శాస్త్రాలే?

జ. సామాజిక శాస్త్రాలు

42. బోధనకోసం సూక్ష్మం చేసిన సామాజిక శాస్త్రాలే సాంఘిక శాస్త్రం అన్నది?

జ. వెస్లీ అండ్ రాన్స్కీ

43. విద్యార్థి బాధ్యతాయుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా జీవన నైపుణ్యాలు, విలువలు నేర్చుకోవడానికి ప్రతిపాదించిన శాస్త్రం?

జ. సాంఘిక శాస్త్రం

44. మానవ సంబంధాలను అధ్యయంన చేసే శాస్త్రం?

జ. సాంఘిక శాస్త్రం

45. వివిధ విషయాల సమ్మేళనం, ఓ సముద్రం లాంటిది?

జ. సాంఘిక శాస్త్రం

46. సమాజంలో వ్యక్తి కార్యకలాపాలను గురించి తెలియజేసే శాస్త్రాలే?

జ. సామాజిక శాస్త్రాలు

47. దేశ భక్తి, సహజీవనం, సోదరభావం, విశ్వమానవ సౌభ్రాతృత్వం సహకార భావన, శాంతియుత జీవనాన్ని పెంపొందించే విజ్ఞానం, అవగాహన, నైపుణ్యాలను కలిగించే శాస్త్రం?

జ. సాంఘిక శాస్త్రం

SAKSHI

48. వయోజనులకు, కళాశాల విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే శాస్త్రం?

జ. సామాజిక శాస్త్రం

49. జ్ఞానాభివృద్ధికి తోడ్పడేవి?

జ. సామాజిక శాస్త్రాలు

50. పరిశోధనలు, అన్వేషణల ఫలితంగా అభివృద్ధి చెందినవి?

జ. సామాజిక శాస్త్రాలు

51. మానవ కార్యకలాపాలను గురించి సిద్ధాంత చర్చకు ప్రాధాన్యతనిచ్చేవి?

జ. సామాజిక శాస్త్రాలు

52. విషయజ్ఞానం పొందడానికి ప్రాధాన్యతనిచ్చేవి?

జ. సామాజిక శాస్త్రాలు

53. మానవ సంబంధాల గురించి కొత్త అంశాలను కనుక్కోవడం వేటి ముఖ్య లక్షణం?

జ. సామాజిక శాస్త్రాలు

54. ఏ అంశాలు విద్యార్థులకు అభ్యసన పరంగా ఉపయుక్తంగా ఉంటాయి?

జ. సాంఘిక శాస్త్రం లేదా సాంఘిక విజ్ఞానం

55. విద్యార్థులకు/బాల బాలికలకు బోధన కోసం తోడ్పడేవి?

జ. సాంఘిక శాస్త్రం/ సాంఘిక విజ్ఞానం

56. వివిధ భాగాలైన భూగోళం, చరిత్ర వంటివి వేటి నుంచి గ్రహించి అభివృద్ధి చెందాయి?

జ. సాంఘిక శాస్త్రం/ సాంఘిక విజ్ఞానం

57. మానవ కార్యకలాపాల గురించి ఆచరణయోగ్యమైన విషయాలకు ప్రాధాన్యతనిచ్చేది?

జ. సాంఘిక శాస్త్రం/ సాంఘిక విజ్ఞానం

58. విషయ జ్ఞానాన్ని ఉపయోగించే విధానాన్ని తెలపడానికి ప్రాధాన్యతనిచ్చేది?

జ. సాంఘిక శాస్త్రం/ సాంఘిక విజ్ఞానం

59. మానవ సంబంధాలను, కనుగొన్న అంశాలను శ్రద్ధగా చదవడం దేని ముఖ్య లక్ష్యం?

జ. సాంఘిక శాస్త్రం/ సాంఘిక విజ్ఞానం

60. భూగోళ శాస్త్రాన్ని ఆంగ్లంలో ఏమంటారు?

జ. జియోగ్రఫీ

SAKSHI

61. జియోగ్రఫీ అనే పదం ఏ పదాల కలయిక వల్ల ఏర్పడింది?

జ. జియో, గ్రఫియ (geo, graphia)

62. జియోగ్రఫి అంటే ?

జ. భూమి గురించి వర్ణణ

63. చరిత్రను ఆంగ్లంలో ఏమంటారు?

జ. హిస్టరీ

64. హిస్టరీ అనే పదం దేని నుంచి ఆవిర్భవించింది?

జ. హిస్టోరియా(Historia)అనే గ్రీకు పదం

65. హిస్టోరియా అంటే?

జ. నూతన విషయాలను పరిశోధన, అన్వేషణ చేయడం

66. చరిత్రకు మూల పురుషుడు?

జ. హెరిడోటస్

67. మానవుల వ్యవహారాలు, భౌగోళిక స్థితిగతుల్లో వచ్చిన మార్పుల ఆధారంగా ఎదురైన సమస్యలను గమనించి, వాటిని అధిగమించడానికి చేసే ప్రయత్నాలను, భవిష్యత్తు, వర్తమానం కంటే సౌలభ్యంగా ఉండడానికి కావాల్సిన నేర్పును కలిగిస్తుందన్నది?

జ. హెరిడోటస్

68. గతానికి సంబంధించిన విషయాలను శాస్త్రీయంగా నమోదు చేసిన లిఖిత సమాచారం?

జ. చరిత్ర

69. మంచి ఆలోచనకు, విచక్షణను పెపొందించుకోవడానికి ఉపకరించేది?

జ. చరిత్ర

70. సివిక్స్ అనే పదం దేని నుంచి ఆవిర్భవించింది?

జ. సివిటాస్ అనే లాటిన్ పదం

71. సివిటాస్ అంటే?

జ. పురం లేదా నగరం అని అర్థం

72. సమాజంలో మానవుడు, అతని సంబంధ బాంధవ్యాలను గురించి తెలియజేసే సామాజిక శాస్త్రం?

జ. పౌరశాస్త్రం

SAKSHI

73. అర్థ శాస్త్రాన్ని ఆంగ్లంలో ఏమంటారు?

జ. ఎకనామిక్స్

74. ఎకనామిక్స్ అనే పదం ఏ పదాల ద్వారా ఏర్పడింది?

జ. ఓకియో, నామస్ అనే రెండు గ్రీకు పదాల వల్ల

75. ఓకియోనామస్ అంటే?

జ. గృహనిర్వహణాధికారం

76. సాంఘిక శాస్త్రంలో భూగోళం, చరిత్ర, పౌర విజ్ఞానం బోధించాలని చెప్పిన కమిటీ?

జ. 1952 సెకండరీ విద్యా సంఘం

77. 1 నుంచి 7 తరగతుల్లో ప్రాథమిక స్థాయిలో సూక్ష్మంగా బోధించాలని, కృత్యాధార బోధనను ప్రోత్సహించాలని చెప్పిన కమిటీ?

జ. కొఠారి కమిషన్

78. విద్యార్థి సాంఘిక పరిజ్ఞానాన్ని కుటుంబ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ప్రోత్సహించాలని చెప్పిన కమిటీ?

జ. కొఠారి కమిషన్

79. 1 నుంచి 5 తరగతులకు పరిసరాల విజ్ఞానం-I గా బోధించాలని చెప్పిన కమిటీ?

జ. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

80. సామర్థ్యాధార బోదనను ప్రోత్సహించింది?

జ. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

81. విద్యార్థికి పుస్తకాల బరువును, ఇంటి పని భారాన్ని తగ్గించాలని, పరిసరాల విజ్ఞాన కనీస అభ్యసన స్థాయిలు పెంపొందించాలని సూచించింది?

జ. యశ్‌పాల్ కమిటీ

82. దేని ప్రకారం సాంఘిక శాస్త్రం అనే విషయాన్ని ప్రత్యేకంగా పేర్కొన్నారు?

జ. N.C.F. 2005

83. ఎవరు రూపొందించిన సూత్రం ఆధారంగా, మానవతా, సాంఘిక విలువలు సూక్ష్మస్థాయిలో బోధించాలన్నారు?

జ. యశ్‌పాల్‌కమిటీ

84. బోధనలో స్థాయిల వారీగా వర్గీకరణచేసి బోధించాలని సూచించింది?

జ. యశ్‌పాల్‌కమిటీ

85. సామాజిక రుగ్మతలను రూపుమాపే ఓ గ్రామీణ వైద్యుడు?

జ. ఉపాధ్యాయుడు

86. U.N.O ఆధ్వర్యంలో వివిధ దేశాలు ఐకమత్యంతో, కలిసికట్టుగా శాంతి, సహకార భావాలతో ముందుకు సాగిపోవడానికి కారణం?

జ. సాంఘికాభ్యుదయం

87. పరిసరాల విజ్ఞానం I&II లను వేరువేరుగా బోధించాలని, కనీస అభ్యసన స్థాయిలు, సామర్థ్యాలు కలిపి రూపొందించింది?

జ. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

88. 1,2 తరగతులకు పరిసరాల విజ్ఞానం I & II సమ్మిళితం చేసి ఒకే పుస్తక రూపంలో రూపొందించే ఆలోచన చేసింది?

జ. N.C.F. 2005

89. సాంఘిక శాస్త్రంలోని కీలకాంశాలను బోధించడంలో ఎదురయ్యే అంశాలను పరిగణనలోకి తీసుకొని కొంత మార్పుచేసిన కమిటీ?

జ. కొఠారి కమిషన్

90. దేని సూచనల మేరకు పరిసరాల విజ్ఞానాన్ని I, II లుగా విభజించి I అంటే సాంఘిక అంశాలు, II అంటే సామాన్యశాస్త్రంగా బోధిస్తున్నారు?

జ. ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

91. దేని ప్రకారం సాంఘిక శాస్త్రం, సామన్య శాస్త్రాల అంశాలను, స్థాయిని కుదింపు చేసి ప్రాథమిక తరగతులకు(1–5) పరిసరాల విజ్ఞానం పేరుతో సిలబస్ రూపకల్పన చేస్తున్నారు?

జ. N.C.F. 2005

92. N.C.F. 2005 ప్రకారం ఇప్పటి వరకు ఏ తరగతుల వారికి మార్పు చేశారు?

జ. 2, 4, 5

93. సాంఘిక శాస్త్రం(E.V.S. - I) ముఖ్య లక్షణం?

జ. నేటి బాలలే రేపటి పౌరులు

94. పాఠశాల అనేది సూక్ష్మ రూపంలో ఉన్న భారతదేశం అని ఎవరన్నారు?

జ. మహాత్మ గాంధీ

95. సాంఘిక శాస్త్రం పరిధి చాలా విశాలమైంది, ప్రపంచ వ్యాప్తంగా మానవుని ప్రస్తుత సమాజానికి సంబంధించిందన్నది?

జ. నికోలస్ రైట్

96. విద్యార్థులకు ఎప్పటికప్పుడు తగిన సమాచారాన్ని అందించడంలో తమ వంతు కృషిని చేస్తున్నది?

జ. బాలల సంఘాలు, అకడమిక్ మానిటరింగ్ కమిటీలు(AMC) మండల వనరుల కేంద్రాలు(MRC)

SAKSHI